Namasthe Telangana DT- 11/07/16.

# మెట్రో @ 1. 15 లక్షల మొక్కలు

**ఉప్పల్ జంక్షన్ వద్ద**
**మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం**

**36 కాలనీల్లో ఒకే సమయంలో ప్లాంటేషన్**

సిటీబ్యూరో, నమస్తేతెలంగాణ: ప్రభుత్వ సంకల్పానికి మద్దతుగా మెట్రోరైల్ ప్రాజెక్ట్ సోమవారం ఒకే రోజు 1.15 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఉప్పల్ జంక్షన్‌లో మొదలయ్యే ఈ కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఉప్పల్ జంక్షన్ నుంచి తార్నాక వరకు పాదయాత్రగా 75 స్పాన్ల కింద 50 వేల మొక్కలు నాటనున్నారు. పలు పాఠశాలలకు చెందిన పిల్లలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నారు. మొక్కలు నాటనున్న ప్రాంతాల్లో ఆదివారం హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్ క్రాస్ రోడ్, ఎల్బీనగర్, ఉస్మానియా యూనివర్సిటీ, చైతన్యపురి, టీఎన్‌రెడ్డి నగర్ తదితర ప్రాంతల్లో పర్యటించారు. గతంలో 30 ప్రాంతాల్లో లక్ష మొక్కలు నాటేందుకు ఎంపిక చేయగా, కొత్తగా మరో 6 ప్రాంతాల్లో 15 వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు.



ఉప్పల్ క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి తదితరులు